క్లుప్తంగా

అందరి ఇంట వెలుగులు నిండాలి


నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరిరూరల్: క్రిస్మస్ వేడుకలను ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని, క్రైస్తవుల ఇంట వెలుగులు నిండాలని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రైస్తవులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఏసుప్రభువు సూచించిన ప్రేమ, కరుణ బాటలో నడవాలని ఆకాంక్షించారు.

ఎన్‌సీఆర్‌కు నివాళి


ఎన్‌సీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

కోట: దివంగత నల్లపరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి 97వ జయంతిని కోటలోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఎన్‌సీఆర్ చిత్రపటానికి పలువురు రాజకీయ, ప్రజాసంఘాల నాయకులు నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ వెంకటరమణమ్మ, ఎంపీటీసీ సభ్యుడు మొబీన్, పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు వెంకటాచలం, భోగేశ్వరం, నవకోటి, పుల్లయ్య, ఆనందకృష్ణమూర్తి పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం


ఈఓకు విరాళం అందజేస్తున్న స్వతంత్రబాబు దంపతులు

రాపూరు: జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీపెనుశిల లక్ష్మీనరసింహా స్వామి ఆలయ నిత్య అన్నదాన పథకానికి ఆదివారం తిరుపతికి చెందిన మావిళ్ల స్వతంత్రబాబు, భార్య సునీత రూ.లక్షా 11వేల116 నగదును విరాళంగా అందించారు. దేవస్థానం ఈఓ జనార్దన్‌రెడ్డిని కలిసి విరాళాన్ని అందజేశారు. దాతలకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి, తీర్థప్రసాదాలు అందించారు.

చర్చిలకు కేక్‌ల పంపిణీ


లూథరన్ చర్చిలో కేక్‌ల పంపిణీ

వెంకటగిరిరూరల్ : పట్టణంలోని కాశీపేట లూథరన్ చర్చిలో క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లె మండలాల్లోని 61 చర్చిలకు గుణకాల లక్ష్మీప్రసన్న చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం చర్చిల నిర్వాహకులకు కేక్‌లను పంపిణీ చేశారు. లూథరల్ చర్చి నిర్వాహకులు ప్రభాకర్, బాబారావు, జయచంద్ర, కృష్ణయ్య, బాలసుబ్రమణ్యం, పలు చర్చిల ఫాదర్‌లు తదితరులు పాల్గొన్నారు.

ఫెడరేషన్ అభివృద్ధికి తోడ్పాటు


సన్మానం అందుకున్న మాధవ్

సైదాపురం(వెంకటగిరి) : దివ్యాంగుల పీడబ్ల్యూడీ ఫెడరేషన్ అభివృద్ధి తోడ్పాటుకు తమ వంతు సహకారం అందిస్తానని వైఎస్సార్‌సీపీ యూత్ రాష్ట్ర సెక్రటరీ సెక్రటరీ ముప్పాళ్ల సుబ్రమణ్యం తెలిపారు. దివ్యాంగుల అభ్యున్నతికి విశిష్ట సేవల అందిస్తున్న ఫెడరేషన్ మండల సెక్రటరి ఎం.మాదవ్‌ని ఆదివారం అభినందించారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు మురళి, సభ్యులు రమేష్, రాజా, చలమయ్య, మురళి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ



గూడూరురూరల్: గూడూరు రెండవ పట్టణంలోని మున్సిపల్ పాఠశాల ఆవరణలో 15 పేద కుటుంబాల వారికి క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం దాతల సహకారంతో ప్రగతి సేవా సంస్థల నిర్వాహకులు నెలకు సరిపడే 18 రకాల ఫల సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన శ్రేయ రియల్ ఎస్టేట్ ప్రవేట్ లిమిటడ్ అధినేత అగస్త్యస్ మాట్లాడుతూ ప్రగతి సేవా సంస్థ నిర్వాహకుడు కడివేడు చంద్ర శేఖర్ పేదలకు చేస్తున్న సాయానికి తన వంతుగా రూ.2 లక్షలను అందిస్తున్నట్లు తెలిపారు.

రాపూరు : విద్యుద్దీపాలంకరణలో రాపూరు చర్చి



గూడూరురూరల్: విద్యుద్దీప కాంతుల్లో ఎస్‌పీఎల్‌సీ చర్చి




సైదాపురంలో..


పెళ్లకూరులో క్రీస్తు జననం సందేశం ఇస్తున్న సంఘ కాపరి

క్రీస్తు జననం..శాంతి సందేశం

గూడూరు, వెంకటగిరి, సూళ్లూరుపేట నియోజకవర్గాల్లో చర్చిలు సోమవారం నాటి క్రిస్మస్ పర్వదినానికి సుందరంగా ముస్తాబయ్యాయి. మిరమిట్లు గొలిపే విద్యుద్దీపాలు.. స్టార్లు, ట్రీలు.. ఏసు పుట్టుకను తెలియజేసే పశువుల పాక, శాంతాక్లాజ్ సెట్టింగ్‌లు...గ్రీటింగ్ కార్డులు, బెలూన్స్ ఇట్టే ఆకర్షిస్తున్నాయి. ఆదివారం రాత్రి ట్రీలను ప్రతిష్టించే క్రమంలో ఆయా సంఘాల కాపరులు ప్రత్యేక దైవ సందేశం అందించారు. క్రీస్తు జనన, బైబిల్ సందేశాలను పాస్టర్లు వివరించారు. ఆదివారం అర్ధరాత్రి దాటగానే చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు ప్రారంభమయ్యాయి. చర్చిల పరిసరాల్లో సందడి నెలకొంది. - సాక్షి, నెట్‌వర్క్


చిల్లకూరు : ఏరూరులోని చర్చిలో చిన్నారుల సందడి


గూడూరురూరల్: పశువుల పాకలో బాల ఏసు సెట్టింగ్


వెంకటగిరి రూరల్ : విద్యుత్ కాంతులతో విరాజిల్లుతున్న కాశీపేటలోని లూథరన్ చర్చి


పెళ్లకూరు మండలం పెన్నేపల్లిలో..

తాళ్లమ్మ గుడి అభివృద్ధికి కృషి

గూడూరురూరల్ :గూడూరు గ్రామ దేవత శ్రీతాళ్లమ్మ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని నూతనంగా ఏర్పడిన అడహక్ కమిటీ సభ్యులు తెలిపారు. ఆదివారం తాళ్లమ్మ గుడిలో గౌడ సంఘం నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సంక్రాంతి సందర్భంగా చేపట్టాల్సిన పలు కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం గౌరవ సలహాదారులు తిరకాల నాగయ్య, అన్నం రఘురామయ్య, పి. ధనుంజయ్ అధ్యక్షతన నూతన అడహక్ కమిటీని ఎంపిక చేశారు. ఈ కమిటీలో శ్రీనివాసులు, రఘురామ్, రామోహన్, మస్తానయ్య, సునీల్ మురళీ గౌడ్ ఎంపికయ్యారు. తాళ్లమ్మ దేవస్థానంలో అంతర్ భాగమైన గంగమ్మ గుడిని పునర్నించేందుకు మారుబోయిన సుబ్బారావు గౌడ్ ముందుకు వచ్చారు. ఆయనను కమిటీ సభ్యులు సత్కరించారు.


సుబ్బారావును సత్కరిస్తున్న కమిటీ సభ్యులు

మంచి వ్యాపకం ఆరోగ్యకరం

తిరుపతి కల్చరల్: మంచి వ్యాపకాన్ని పెట్టుకోవడం ద్వారా మానసిక ఆరోగ్యం చేకూరుతుందని ప్రముఖ రచయిత, జర్నలిస్ట్ నామిని సుబ్రమణ్యం నాయుడు తెలిపారు. ధర్మయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఆఫీసర్స్ క్లబ్‌లో ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నామిని ముఖ్య అతిథిగా విచ్చేశారు. సంఘ సేవకురాలు జి.సుజాత విశిష్ట అతిథిగా విచ్చేశారు. అనంతరం రచయితలు అడిగోపుల వెంకటరత్నం, తిరువాయిపాటి రాజగోపాల్, వి.ప్రతిమకు సాహితీ పురస్కారాలు అందజేశారు. ఉదయ్‌కుమార్, ఆదిశేషు, ఎం.ప్రసాద్‌లకు పాత్రికేయ పురస్కారాలు, పాములు పట్టే భాస్కర్ నాయుడికి సామాజిక సేవా పురస్కారం, ముంగర శశిధర్‌రాజుకు, భాషాసేవా పురస్కారం, తిరుపతి కిరణ్‌కు సాహిత్య సేవా పురస్కారంతో ఘనంగా సత్కరించారు. ధర్మయ్య ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఎన్.ధర్మయ్య, రంగస్థలి కళాకారులు బొందు రామచంద్రారెడ్డి, శాంబోలు హరి, విజయకుమార్, కళా సేవకుడు బీఎస్.రెడ్డి, సాహితీ సంస్థల ప్రతినిధులు సాకం నాగరాజు, గార్లపాటి దామోదర్ నాయుడు, గంగవరం శ్రీదేవి, టెంకాయల దామోదరం, కోటేశ్వరరావు, యువశ్రీ మురళి, పేరూరు బాలసుబ్రమణ్యం, వాకా ప్రసాద్, ఎం.చంద్రారెడ్డి పాల్గొన్నారు.


సాహితీ పురస్కారం అందుకుంటున్న నాయుడుపేటకు చెందిన ప్రతిమ

ఆడుదాం-ఆంధ్రను విజయవంతం చేద్దాం


ర్యాలీలో పాల్గొన్న నేతలు, అధికారులు

సైదాపురం: ఈనెల 26 నుంచి ప్రతిష్టాత్మకంగా ఆడుదాం-ఆంధ్ర క్రీడా పోటీల్లో మండల యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఏఓ పురుషోత్తం శివకుమార్ అన్నారు. సర్పంచ్ వెందోటి శారద అధ్యక్షతన ఆదివారం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం పురవీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎంఈఓ దయాకర్, కార్యదర్శులు ఇంద్రాణి, వంశీ, ఉపసర్పంచ్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తీశ్వరాలయంలో సులభ దర్శనం

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం భక్తులకు సులభ దర్శనం కల్పించారు. మార్గశిర శుద్ధ త్రయోదశి కావడంతో భక్తుల రద్దీ నెలకొంది. ఆలయ పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు అక్కడికి చేరుకుని భక్తులకు ఇబ్బంది లేకుండా దర్శనం కల్పించారు. అధికారులను సమన్వయం చేసుకుంటూ సామాన్య భక్తులు, వీఐపీలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు.


క్యూను పర్యవేక్షిస్తున్న పాలక మండలి చైర్మన్ శ్రీనివాసులు

ఘనంగా హిందూ ధార్మిక సమ్మేళనం

శ్రీకాళహస్తి జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం సమరసత ఫౌండేషన్ ఆధ్వర్యంలో హిందూ ధార్మిక సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల నుంచి వారం వారం భజన బృందాలు, ప్రతి నెలా జరిగే పౌర్ణమి హారతి బృందాలు, భజన కళాకారులు, అయ్యప్ప భక్తులు, ఓంశక్తి గురువులు, ఎస్ఎస్ఎఫ్ గ్రామ ధార్మిక సమితులు, శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల నుంచి 700 మందితో శ్రీకాళహస్తి నాలుగు మాడ వీధుల్లో శోభాయాత్ర చేపట్టారు. అంజూరు తారక శ్రీనివాసులు, గరికపాటి రమేష్, సుధాకర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, నాగరాజు, శ్రీనివాసులు, కోదండం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కృత్తిక పూజలు

చిట్టమూరు : మండల పరిధిలోని మల్లాం గ్రామంలో స్వయంభువుగా కొలువైయున్న శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయంలో కృత్తిక సందర్భంగా ఆదివారం విశేష అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ట్రస్టుబోర్డు చైర్మెన్ చిల్లకూరు సాయి కుమార్ రెడ్డి కార్యక్రమాలను పర్యవేక్షించారు.

దర్గాలో అన్నదానం



గూడూరురూరల్ : గూడూరు సాదుపేట సెంటర్‌లోని నాగూరయ్య సయ్యద్ ఖాదర్ ఔలియా దర్గాలో ఆదివారం అన్నదానం చేశారు. శనివారం రాత్రి ప్రారంభమైన గంథోత్సవం ఆదివారం వేకువజాము వరకు జరిగింది. ఈ క్రమంలో భక్తులు గంధం కోసం పోటీ పడ్డారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో యస్దాని, నజీర్‌బాషా, షబ్బీర్, అన్వర్‌బాషా, మస్తాన్, మురళీ, తిరుపతి జిల్లా బీసీ సెల్ కన్వీనర్ బల్లా గోపియాదవ్, రెండవ వార్డు వైఎస్సార్‌సీపీ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కండలేరులో 13.070టీఎంసీల నీరు

రాపూరు: కండలేరు జలాశయంలో ఆదివారం నాటికి 13.070 టీఎంసీలు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ హెడ్‌రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగకు 40 క్యూసెక్కులు, పిన్నేరు వాగుకు 5, మొదటి బ్రాంచ్ కెనాల్ కు5, లోలెవల్ కాలువకు 10 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

27న మండల సమావేశం

చిట్టమూరు : ఈనెల 27వ తేదీ మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ సన్నారెడ్డి విజయలక్ష్మి ఆదివారం తెలిపారు. ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందన్నారు. ప్రజాప్రతినిధులు తప్పక హాజరు కావాలని కోరారు. 16 అంశాలపై ఆయాశాఖల అధికారులు అభివృద్ధి నివేదికలను వివరిస్తారని పేర్కొన్నారు.

అమ్మవారి సేవలో హైకోర్టు న్యాయమూర్తి


ఆలయం వెలుపల కుటుంబ సభ్యులతో జస్టిస్ శేషసాయి

తిరుచానూరు(చంద్రగిరి): శ్రీపద్మావతి అమ్మవారిని ఆదివారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వెంకట శేష సాయి కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ ఏఈఓ రమేష్ స్వాగతం పలికి, ప్రత్యేక దర్శన ఏర్పాట్లను చేశారు. ముందుగా ఆలయ ధ్వజస్తంభం వద్ద మొక్కుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆశీర్వాద మండపంలో వేద పండితులు ఆశీర్వచనం పలుకగా, అధికారులు తీర్థ ప్రసాదాలతో సత్కరించారు.


క్రిస్మస్ శుభాకాంక్షలు

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆదివారం కడపజిల్లా ఇడుపులపాయిలో సూళ్లూరుపేట మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి, ఆయన తల్లి దబ్బల సౌధామిని, సతీమణి హారికారెడ్డి, పిల్లలతో సహా మర్యాదపూర్వకంగా కలిశారు. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. - సూళ్లూరుపేట

రోడ్డు పనులు ప్రారంభం


మట్టిని చదును చేస్తున్న ట్రాక్టర్


పనులను పరిశీలిస్తున్న నాయకులు

సైదాపురం: సైదాపురం-పొదలకూరు మార్గంలో రహదారి పనులు ఆదివారం వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మన్నారపు రవికుమార్ సారథ్యంలో ప్రారంభమయ్యాయి. గుంతలను గ్రావెల్‌తో పూడ్చి తాత్కాలిక మరమ్మతులు చేస్తున్నట్లు సర్పంచ్ శారద తెలిపారు. ఆమె మాట్లాడుతూ వర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాల్లో పెద్ద పెద్ద గుంతలు ఉండడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని వైఎస్సార్‌సీపీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి తెలియజేయడంతో ఆయన సహకారంతో ఈ పనులు చేస్తున్నట్లు తెలిపారు. నేతలు పెంచలయ్య, రమేష్ పాల్గొన్నారు.

సీపీఐ ఆవిర్భావ దినోత్సవం రేపు

గూడూరురూరల్ : గూడూరు నియోజకవర్గంలో ఈ నెల 26న సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని పార్టీ తిరుపతి జిల్లా కార్యవర్గ సభ్యుడు సీహెచ్ ప్రభాకర్ పిలుపు నిచ్చారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద పక్షాన నిలబడి తమ పార్టీ పోరాటాలు చేస్తుందని అన్నారు. నియోజకవర్గ కార్యదర్శి శశికుమార్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సీవీఆర్ కుమార్, ఏఐటీయూసీ నాయకులు ఎంబేటి చంద్రయ్య, కేఆర్ నారాయణ, శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.

రబీష్ట సిద్ధిరస్తు..


దేవరవేమూరులో కళకళలాడుతున్న మాగాణి భూములు


కట్టుబడిపల్లలో నాట్ల పనులు

సైదాపురం: ఈఏడాది సమృద్ధిగా వర్షాలు కురవడంతో మండలం రబీ పంటల సాగుకు రైతులు సన్నద్ధమయ్యారు. మిచాంగ్ తుపాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురవడంతో చెరువులన్నీ జలకళను సంతరించుకున్నాయి. భూగర్భ జలాల మట్టం భాగా పెరిగింది. దేవరవేమూరు, తుమ్మలతలుపూరు, దేవరవేమూరు, పొక్కందల, గిద్దలూరు, తురిమెర్ల, ఊటుకూరు, కట్టుబడిపల్లె తదితర గ్రామాల్లోని చెరువులు పూర్తిగా నిండడంతో రైతులు పంటల సాగుకు దుక్కులు దున్నుతున్నారు. వరి సాగుపై ప్రధానంగా రైతులు ఆసక్తి చూపుతున్నారు. నాట్లు ముమ్మరంగా వేస్తున్నారు. భూములన్నీ పచ్చాని అందాలు పరుచుకున్నాయి. మండల వ్యవసాయాధికారి హైమావతి మాట్లాడుతూ మండలంలో రబీ వరిసాగు లక్ష్యం 2,250 హెక్టార్లు కాగా, ఈ ఏడాది 3వేల హెక్టార్లలో సాగు కావచ్చని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. రైతులు వ్యవసాయశాఖ సూచనలు పాటిస్తే మంచి దిగుబడులు పొందవచ్చన్నారు. సేంద్రియ సాగుతో ఆరోగ్యకర పంట దిగుబడులు రావడమే కాకుండా మంచి ధర కూడా వస్తుందని తెలిపారు.